ప్రజాజ్యోతి
వరంగల్
ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ
శనివారం 13-12-2025
పేజీలు : 07



## బాధితులకు సకాలంలో పరిహారం అందించాలి

ఆత్యాచార కేసుల్లో బాధితులకు పరిహారం చెల్లింపు పై వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం

హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ : 12 డిసెంబరుః


అత్యాచార కేసుల్లో బాధితులకు పరిహారాన్ని సకాలంలో అందించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లాలో ఎన్ని అత్యాచార కేసులు నమోదయ్యాయి, ఛార్జీషీట్ చేయడానికి ఎన్నిరోజులు పడుతుంది, ఇప్పటి వరకు ఎన్ని కేసులు పెండింగ్ లో ఉన్నాయి, బాధితులకు పరిహారం చెల్లింపు, తదితర అంశాలను గురించి జిల్లా సంక్షేమ అధికారి జయంతి, ఇతర అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ అత్యాచార బాధితులకు పరిహారం చెల్లింపులో ఆలస్యం జరగకుండా చూడాలన్నారు.

2 లో..

## రెండో విడత పంచాయతీ రేపే!

వరంగలల్, డిసెంబరు 12 :

జిల్లాలో రెండో విడత పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. శుక్రవారం సాయంత్రమే ప్రచార పర్వం ముగిసింది. ఆదివారం (14న) ఉదయం నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ జరుగుతుంది. 2 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభించి, ఫలితాలను వెల్లడిస్తారు. ఆ వెంటనే ఉప సర్పంచ్ ఎన్నికను కూడా పూర్తి చేసేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. అభ్యర్థులు తమ గెలుపుకోసం ప్రలోభాలకు తెరతీశారు. ఓటర్లకు మందు, డబ్బులు ఏరవేసి ఓట్లు రాబట్టుకునే ప్రయత్నంలో మునిగి తెలుతున్నారు. హైద్రాబాద్ ఇతర నగరాల్లో ఉన్న ఓటర్ల బస్ టిక్కెట్‌తో పాటు డబ్బులు పంచి తమకు ఓటు వేసేలా తమవైపు తిపుకుంటున్నారు.




## పోక్సో కేసు నిందితుడికి 20 ఏళ్ళ జైలు శిక్ష విధించిన ములుగు కోర్టు

- కేసు దర్యాప్తు,కోర్టు లైజనింగ్ అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేక

6 లో..



## ఓయూ తరహాలో కేయు అభివృద్ధికి కృషి చేస్తాం

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 12, (ప్రజా జ్యోతి):** కాకతీయ విశ్వవిద్యాలయం గెస్ట్ హౌస్‌లో రిటైర్డ్ ప్రొఫెసర్ల, నాన్-టిచింగ్ ఉద్యోగుల సంఘాల సమావేశంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి కేటాయించిన 1000 కోట్ల నిధులను ఎమ్మెల్యే నాయిని అభినందించారు. ఓయూ తరహాలో కేయు అభివృద్ధికి కూడా నిధులు మంజూరయ్యేలా జిల్లా ప్రజా ప్రతినిధులందరం కృషి చేస్తామని చెప్పారు.యూనివర్సిటీ పెన్షనర్ల సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే చూపిన చొరవకు సంఘాల నేతలు కృతజ్ఞతలు తెలిపారు. కేయు అభివృద్ధికి అందరూ కలిసి పనిచేస్తామన్నారు. సమావేశంలో ప్రొఫెసర్లు, విశ్రాంత ఉద్యోగుల సంఘాలు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ జాంలో ప్రత్యామ్నాయ మార్గాలను స్వయంగా పరిశీలించిన ఎస్పీ

**- మహావీర్ పార్కింగ్ నుండి వెంగళాపూర్ వయా గోనెపల్లి**

**- గోనెపల్లి నుండి కొండపర్తి**

**- కాల్వపల్లి నుండి కన్నెపల్లి ప్రత్యామ్నాయ మార్గాల పరిశీలన**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** మేడారం జాతర సమయంలో భారీ సంఖ్యలో భక్తులు విచ్చేసే నేపథ్యంలో ఎలాంటి ట్రాఫిక్ జామ్ జరుగకుండా ఉండేందుకు ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. అందులో భాగంగా శుక్రవారం మేడారం మహావీర్ పార్కింగ్ నుండి గోనేపల్లి – వెంగళాపూర్ మార్గం,అలాగే గోనేపల్లి – కొండపర్తి మార్గం వరకు ట్రాఫిక్‌కు ప్రత్యామ్నాయ మార్గాలుగా ఉపయోగించే వీలును పరిశీలించారు. మహావీర్ పార్కింగ్ నుండి గోనేపల్లి– వెంగళాపూర్ రూట్ పై రహదారివెడల్పు,మలుపులు,సేఫ్ జోన్‌లు,ట్రాఫిక్ డైవర్షన్‌కు అనుకూల ప్రాంతాలను పరిశీలించారు. అనుకూల పరిస్థితుల్లో గోనేపల్లి – కొండపర్తి రూట్ ను కూడా ఉపయోగించే అవకాశాన్ని పరిశీలించారు. రోడ్డులో ఉన్న చిన్న చిన్న అడ్డంకులు,చీకటి ప్రాంతాలు, ఎత్తు వంపులను వెంటనే తొలగించేందుకు సూచనలు చేశారు. మేడారం జాతర సమయంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మరిన్ని ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. భక్తుల రద్దీ అధికమయ్యే సమయాల్లో ప్రత్యామ్నాయ రూట్లను ఉపయోగించి ట్రాఫిక్‌ను సజావుగా నడపాలని అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. మార్గమధ్యంలో సైన్ బోర్డ్స్, రేడియం స్టికర్స్,సిగ్నలింగ్ టీం,పోలీస్ పికెట్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ములుగు డిఎస్పీ రవీందర్,పస్ర సిఐ దయాకర్ ఎస్సైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# ఖాదర్ పేటను ఆదర్శ గ్రామ పంచాయతీగా అభివృద్ధి చేస్తా

**ఆదరించి గెలిపిస్తే రాష్ట్రంలోనే ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతాం**

**స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా, కూస సరిత సుదర్శన్**

**చెన్నారావుపేట డిసెంబర్ 12 ( ప్రజా జ్యోతి):** చెనరావుపేట మండలం ఖాదర్ పేట గ్రామ ప్రజలకు ఓటర్ మహాశయా దేవుళ్ళందరికీ పేరు పేరునా శిరస్సు వంచి నమస్కరీస్తూ గ్రామపంచాయతీ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచిన కూస సరిత సుదర్శన్.. గ్రామాభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని గ్రామ ప్రజల ఆశీర్వాదం కోరుతూ.. పెద్ద మనసుతో ఆలోచన చేయండి.గ్రామ సమస్యలు తెలిసిన వ్యక్తినీ గ్రామాభివృద్ధి ప్రగతి బాటలో నడిపించే సత్తా గల పాత్రికేయులుగా,పాలకులను ప్రశ్నించాడానికి సిద్ధమయ్యాను, సర్పంచ్ అంటే ఏమిటి? గ్రామాభివృద్ధిపై నిధులు, విధులు,బాధ్యతలు అనే అంశాలపై పట్టున్న వ్యక్తిగా రాజకీయ పరిశోధన అనుభవంతో చెపుతున్నా మాది మూడు తరాల కాంగ్రెస్ పార్టీ కుటుంబం ఎన్నో ఎన్నో సామాజిక సేవలు చేశాం.ఒడిదుడుకులను కష్టనష్టాలను ఎదుర్కొని ఇప్పుడు అధైర్య పడకుండా స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా నిలబడ్డాం.గ్రామ కాంగ్రెస్ పార్టి నాయకులు మమ్ములను మోసం చేశారు.ఇప్పుడు వారు మద్యం డబ్బు సంచులతో మమ్ములను నన్ను ఒక చదువు చెప్పిన గురువును విద్యార్థులను ఓడించాలనే ఎత్తుగడలతో గ్రామాన్ని మాయ మాటలతో లూటి చేయడానికి మంద గుంపులతో వస్తున్నారు నమ్మకండి.నేను వారికి రాజకీయ బిక్ష వెన్నెతో పెట్టి ఓనమాలు నేర్పిన,మనము అక్షర దివిటిలం, ప్రజాస్వామ్య వారదులం.. జాగ్రత్తగా ప్రజలు ఏకమై ఒక్క తాటిపై నిలబడి మీ అమూల్యమైన ఓటు క్రికెట్ బ్యాట్ గుర్తు ఒక్క దెబ్బతో 700 వందల మెజారిటీ తీర్పు ఇచ్చి ప్రజలందరూ నన్ను గెలిపించి,నమ్ముకున్న సిద్ధాంతంలో గ్రామాన్ని ముందు వరుసలో నిలబెట్టి విజయ తీరాలకు తీసుకెళ్లాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా కూస సరిత సుదర్శన్ మాట్లాడుతూ..గ్రామ ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ఊరు బాగు కోసం ప్రగతి బాటలో నడిపించడానికి మార్పు తీసుకురావడానికి వజ్రాయుద%శీ% లాంటి ఓటు బ్యాటు గుర్తు గ్రామాభివృద్ధికి మలుపు ప్రజలు ఆలోచన చేయాలి.గత రాజకీయ అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పోటీలోకి గ్రామాభివృద్ధియే ధ్యేయంగా ప్రజాసేవే లక్ష్యంగా,ఆశయంతో మీ ముందుకొస్తున్న మనసున్న ప్రజానాయకునికి ప్రజలు మనసుపెట్టి ఒక్కసారి అవకాశం ఇవ్వండి..ఆదరించి ఆశీర్వదించండి..గ్రామాభివృద్ధి మాతోనే సాధ్యం.మీ కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటాము. మీ సమస్యలే మా కుటుంబ సమస్యలుగా బావించి,ఖాదర్ పేటను ఆదర్శ గ్రామపంచాయితీగా తీర్చిదిద్దడం మా సంకల్పం.కర్తవ్య కటోరదీక్షతో మన గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తామనీ,గ్రామ ప్రజలు ఘన విజయం సాధించి పెట్టాలని విజ్ఞప్తి చేశారు.

**గ్రామాభివృద్ధికి మేమిచ్చే హామీలుః**



1) గ్రామంలోని శ్రీ రాముల వారి ఆలయ నిర్మాణం గజస్తంభం ఏర్పాటు.
2) గ్రామపంచాయతీ కొత్త భవన నిర్మాణం.
3) ప్రతి వాడలో సిసి రోడ్ల నిర్మాణం.
4) గ్రామ పోచమ్మ గుడి చుట్టూ ప్రహరి గోడ నిర్మాణం.
5) కురుమ కులస్తుల ఆరాధ్య దైవం బీరన్న గుడి చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం.
6) వ్యవసాయ పంట పొలాల రైతుల భూములకు వెళ్లే నక్షబాటల రోడ్డు నిర్మాణం.
7) విద్యార్థుల కోసం గ్రంథాలయం ఏర్పాటు.
8) గ్రామంలో ప్రతి సంవత్సరం నిరుద్యోగులకు జాబుమేళ ద్వారా ఉపాధి కల్పన.
9) సైడ్ డ్రైనేజీ మురికి కాలువల నిర్మాణం.
10) హరితహారం లో ప్రజలకు ఫలములు అందించే రహదారుల వెంట చెట్ల పెంపకం.
11) గ్రామంలో విద్యుత్ స్తంభాలు వీధిలైట్లు ప్రతి మూడు బాటల వద్ద సోలార్ లైట్ల ఏర్పాటు.
12) కూస కొమురయ్య పటేల్, కూస మాధవి జ్ఞాపకార్థం. నర్సంపేట నెక్కొండ ఆర్ అండ్ బి రోడ్డు రెండు దిక్కుల ప్రయాణికులకు బస్టాండ్ల నిర్మాణం.
13) శివారు గ్రామంలో అన్యాక్రాంతమైన 50 ఎకరాల ప్రభుత్వ భూమి పేదలకు పంచి సాగులోకి తేవడం.
14) గ్రామానికి వచ్చేకెనాల్ కాల్వ ద్వారా పేరుకుపోయిన చెత్తాచెదారం పిచ్చి చెట్లు తోలగించి పునరుద్ధరణ పనులు చేసి రైతుల పంట సాగు భూములకు నీటిని మళ్లింపు.
15) గ్రామ ప్రజల శుభకార్యాలకు రెండు ఎకరాల ప్రభుత్వ స్థలంలో ఫంక్షన్ హాల్ నిర్మాణం.
16) నిరుపేద కుటుంబాలకు చెందిన ఇద్దరు ఆడ పిల్లలు పుడితే పదివేల రూపాయలు ఫిక్స్ డ్ డిపాజిట్. ఇంకా మరెన్నో ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు శ్యాయశక్తుల కృషి చేసి అందిస్తాం.తమకు కేటాయించిన బ్యాటు గుర్తుకు ఓటు వేసి

# సర్పంచ్ కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబును కలిసిన బిఆర్ఎస్ నాయకులు

**కన్నాయిగూడెం డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలకేంద్రం ఏటూరునాగారం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు సర్పంచ్ గా గెలుపొందిన విషయం తెలిసిందే.కాగా శుక్రవారం కన్నాయిగూడెం మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏటూరునాగారం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా గెలుపొందిన కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబును కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో దుర్గం రాజు కుమార్,బిఆర్ఎస్వీ ములుగు జిల్లా నాయకుడు జనగాం లక్ష్మిపతి.జనగాం శ్రీనివాస్, సీనియర్ నాయకుడు కావేరి నరసింహారావు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతరకు యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ సరఫరా ఏర్పాట్లు

**- ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ ఆపరేషన్ టి.మధుసూదన్**

**- మేడారం జాతర విద్యుత్ పనుల పురోగతిపై సమగ్ర సమీక్ష**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం జాతరకు లక్షలాది భక్తులు తరలివచ్చే గిరిజన కుంభమేళాకు యుద్ధ ప్రాతిపదికన మెరుగైన విద్యుత్ సరఫరా ఏర్పాట్లు జరుగుతున్నాయని ఎన్పిడి సిఎల్ డైరెక్టర్ ఆపరేషన్ టి.మధుసూదన్ స్పష్టం చేశారు.శుక్రవారం ములుగు సర్కిల్ పరిధిలోని నార్లాపూర్ కొత్తగా నిర్మాణంలో ఉన్న 33/11 కెవి నార్లాపూర్ సబ్‌స్టేషన్‌ను ప్రత్యక్షంగా పరిశీలించి,పనుల పురోగతిని సమీక్షించారు.డిసెంబర్ లోపు పూర్తి చేయాలని ఏజెన్సీలను ఆదేశించారు.అనంతరం డైరెక్టర్ ఆపరేషన్ మధు సూదన్ సమీక్షా సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు.డిసెంబర్ 31వ తేదీ లోపు అన్ని పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నాణ్యతలో ఎలాంటి రాజీ పడవద్దని,భక్తులకు విద్యుత్ సమస్యలు లేకుండా ముందస్తు ప్రణాళికతో పని చేయాలని సూచించారు. లక్షలాది భక్తులు వచ్చే మేడారం జాతరలో ఎలాంటి విద్యుత్ సమస్యలు రాకుండా ముందుగానే అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని,జాతర విజయవంతం కావడానికి విద్యుత్ శాఖ కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు . అందువల్ల ప్రతి పని నాణ్యతతో,సమయానికి పూర్తిగా సన్నద్ధం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఈ ఆపరేషన్ కెలోత్ రాజు చౌహాన్,ములుగు ఎస్ఈ ఆనందం,డిఈ ఆపరేషన్ పి. నాగేశ్వరరావు,డిఈ కన్స్ట్రక్షన్ సదానందం, పురుషోత్తం,ఏడీఈలు వేణు గోపాల్,సందీప్ పాటిల్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# జఫర్ గడ్ 8వ వార్డు మెంబర్ గా రొడ్డ మమత ఘన విజయం

**ప్రజా జ్యోతి జఫర్ గడ్ 12.12.2025ః** జఫర్ గడ్ మేజర్ గ్రామ పంచాయతీ ఎనిమిదవ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన వార్డు సభ్యురాలు రొడ్డ మమత రాజు కు 231 ఓట్లు మరియు 1ఓటు పోస్టల్ బ్యాలెట్ మొత్తం 232 ఓట్లు రాగా తన సమీప అభ్యర్థి కళావతికి 44 ఓట్లు రాగా చెల్లని ఓట్లు 4 రాగా మరియు నోటా కు ఒక ఓటు వచ్చాయి రొడ్డ మమతరాజు 188 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించింది మొత్తం ఓట్లు 332 ఈ సందర్భంగా మమత రాజు మాట్లాడుతూ నన్ను వార్డు మెంబర్ గా ఎన్నుకొని నాకు అధిక మెజారిటీ తో గెలిపించిన, అదే విధంగా నా గెలుపు కు కృషి చేసిన నా వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. రాబోయే ఐదు సంవత్సరాలు నా వార్డును అభివృద్ధి చేస్తానని తెలిపారు.



## గాజె రవీందర్ కు ఫోన్ అప్పగింత


చిట్యాల( ప్రజా జ్యోతి) డిసెంబర్ 12, పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ని 6 గంటల్లోపు గుర్తించి బాధితుడికి అప్పచెప్పిన చిట్యాల ఎస్ఐ 2 హేమలత మండల కేంద్రానికి చెందిన గాజె రవీందర్ తన మొబైల్ ని శుక్రవారం తన రోజువారి వృత్తిలో భాగంగా ఉదయం చేను నుండి తన ఇంటికి వస్తున్న క్రమంలో మార్గం మధ్యలో తన మొబైల్ ఫోన్ పడిపోగా స్థానిక పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇచ్చాడు. కానిస్టేబుల్ లాల్ సింగ్ మొబైల్ ని సి ఈ ఐ ఆర్ పోర్టల్ లో నమోదుచేసి గడిచిన 6 గంటల లోపు బాధితుని మొబైల్ ని గుర్తించి ఎస్ఐ హేమ అందించారు. అనంతరం బాధితుడు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.




## ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షుడు కరుణాకర్

భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి ,డిసెంబర్ 12.

శుక్రవారం రోజున గొర్లవీడులో ప్రచారంలోఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తో కలిసి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బట్టు కరుణాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి విధేయులుగా ఉన్నటువంటి దంపతులు రామునేని తులసి-రవీందర్ గారిని ఉంగరం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు రామునేని తులసి రవీందర్ గెలిస్తే గోర్లవీడు గ్రామ పంచాయితిని అభివృద్ధి లో ముందు వరుసలో ఉంచుతారు అని ఈ సందర్భాంగా వారు తెలిపారు..



## సర్పంచ్ కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబును కలిసిన బిఆర్ఎస్ నాయకులు



కన్నాయిగూడెం డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి):

ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలకేంద్రం ఏటూరునాగారం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు సర్పంచ్ గా గెలుపొందిన విషయం తెలిసిందే.కాగా శుక్రవారం కన్నాయిగూడెం మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏటూరునాగారం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా గెలుపొందిన కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబును కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో దుర్గం రాజు కుమార్,బిఆర్ఎస్వీ ములుగు జిల్లా నాయకుడు జనగాం లక్ష్మీపతి.జనగాం శ్రీనివాస్, సీనియర్ నాయకుడు కావేరి నరసింహారావు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 71 మంది అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి) :

గురువారం జరిగిన మొదటి విడత ఎన్నికల విధులకు గైర్హాజరైన 71 మంది అంగన్వాడీ, ఎస్.జి.టి, ఇతర ఉపాధ్యాయులు, అధికారులకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. పంచాయతీ ఎన్నికల్లో భాగంగాబిమొదటి విడత ఎన్నికల విధులకు 71మంది అధికారులు ఎటువంటి ముందస్తు సమాచారం అందించకుండా గైర్హాజరు కావడం పట్ల జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల విధులు చాలా కీలకమని, వీటికి హాజరు కాని 71 మంది అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తూ, వీరిపై కఠిన చర్యలు ఎందుకు తీసుకోవద్దో వెంటనే సమాధానం ఇస్తూ రెండవ విడత ఎన్నికల విధులను కేటాయించిన సంబంధిత ఎంపీడీఓ దగ్గరికి రేపు వెళ్లి రిపోర్ట్ చేయడం తో పాటు సంజాయిషీ రిపోర్ట్ ని ఎంపీడీఓ ద్వారా తమకి పంపించాలని ఆదేశించారు.

# ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### - జిల్లా కలెక్టర్,అబ్జర్వర్ సమక్షంలో రెండవ విడతలో జరుగనున్న ఎన్నికల పోలింగ్ సిబ్బంది మూడవ ర్యాండమైజేషన్ పూర్తి

ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):

గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా శుక్రవారం ములుగు జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో రెండవ విడతలో ఎన్నికలు జరుగనున్న ములుగు, మల్లంపల్లి,వెంకటాపూర్ మండలాల పోలింగ్ సిబ్బంది మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ దివాకర,జిల్లాఎన్నికల సాధారణ పరిశీలకుడు ప్రశాంత్ కుమార్ సమక్షంలో నిర్వహించారు.ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ నిర్వహించిన ఈ ప్రక్రియను కలెక్టర్,అబ్జర్వర్లు నిశితంగా పరిశీలించారు. ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్,వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు,ఓపీఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు.అయితే నామినేషన్ల ఉపసంహరణ నాటికే ఏకగ్రీవమైన సర్పంచ్, వార్డు స్థానాలతో కూడిన గ్రామ పంచాయతీలకు పోలింగ్ జరపాల్సిన అవసరం లేకపోవడం వల్ల ర్యాండమైజేషన్ ప్రక్రియ నుండి మినహాయింపు కల్పించారు.స్థానికత, విధులు నిర్వర్తిస్తున్న మండలం తదితర



అంశాలను పరిగణనలోకి తీసుకుని, ర్యాండమైజేషన్ ద్వారా స్థానికేతర సిబ్బందిని పోలింగ్ విధుల కోసం ఎంపిక చేశారు. రెండవ విడతలో 462పోలింగ్ కేంద్రాల పరిధిలో ఎన్నికలు జరుగనుండగా,20 శాతం అదనంగా సిబ్బందిని రిజర్వ్ లో ఉంచుతూ ర్యాండమైజేషన్ జరిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు,జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాఘవరెడ్డిపేట గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా

### గ్రామసర్పంచ్ అభ్యర్థి గొల్లెపెల్లి స్వరూప వెంకటేశ్వర్లుగౌడ్

టేకుమట్ల డిసెంబర్ 13 ప్రజాజ్యోతి న్యూస్ :

టేకుమట్ల మండలంలోని రాఘవరెడ్డిపేట గ్రామ అభివృద్ధి కోసం ఒక్క ఛాన్స్ ఇవ్వండి... మార్పు చేసి చూపిస్తాను. ఉంగరం గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని గ్రామ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తామని గ్రామ సర్పంచ్ అభ్యర్థి గొల్లెపెల్లి స్వరూప వెంకటేశ్వర్లుగౌడ్ ఇంటింటా ప్రచారంతో



దూసుకుపోతున్నారు. వారు మాట్లాడుతూ సర్పంచ్ గా గెలిపించి ప్రజాసేవ చేసే భాగ్యం కల్పించాలని గ్రామ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.గ్రామ అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం చే గ్రామంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు,సిసి రోడ్లు,సైడ్ డ్రైనేజ్ నిర్మాణం,హైమ్యాక్స్ లైట్లు ఏర్పాటు, రైతులకు పంట పొలాలకు ప్రజలకు ఇబ్బంది పెట్టే కోతులను పట్టించడం కోసం గ్రామస్తుల సహకారంతో కృషి చేస్తామన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు సంక్షేమ పథకాలు ఎమ్మెల్యే గండ్ర సత్తన్న అండదండలతో రాఘవరెడ్డిపేట గ్రామాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. స్థానికంగా 25 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ లో పని చేస్తూ స్వార్థంగా ఆలోచించకుండా నిస్వార్థంగా ప్రజల శ్రేయస్సు కొరకే నిరంతరం కృషి చేస్తూ ప్రతినిత్యం ప్రజల మధ్యలో తిరుగుతూ కష్ట సుఖాలు తెలుసుకునే ప్రజా నాయకుని ఉంగరం గుర్తు పై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించండి గ్రామ అభివృద్ధి చేసిచూపిస్తానన్నారు.

# బైక్ ప్రమాదంలో గాయపడిన పాత్రికేయుడిని పరిమర్శించిన పెద్ది స్వప్న

చెన్నారావుపేట డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి):

చెన్నారావు పేట మండలం అమీనాబాద్ గ్రామానికి చెందిన పాత్రికేయుడు కలకోటి వీరభద్రయ్య ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడగా మాజీ జిల్లా ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న స్థానిక నాయకులతో కలిసి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాల్నే వెంకన్న, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అమ్మ రాజేష్, గ్రామ మాజీ ఎంపీటీసీ కదారి సునీత సాయిలు ,గ్రామ పార్టీ అధ్యక్షులు నార్లాపురం ఐలయ్య సర్పంచ్ అభ్యర్థి ముడుసు శ్రీకాంత్, వార్డు సభ్యులు మాజీ వార్డు సభ్యులు పార్టీ ఉపాధ్యక్షులు



నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళ్లులు అర్పించిన

### మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న

చెన్నారావుపేట డిసెంబర్ 12 ( ప్రజా జ్యోతి):

చెన్నరావుపేట మండలం అమీనాభాద్ గ్రామానికి చెందిన మురహరి చిన్నరవి తల్లి గారైన మురహరి ఆగమ్మ మృతి చెందిన విషయం తెలిసిన మాజీ జిల్లా ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వీరి వెంట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాల్నే వెంకన్న మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అమ్మ రాజేష్, గ్రామ మాజీ ఎంపీటీసీ కదారి సునీత సాయిలు గ్రామ పార్టీ అధ్యక్షులు



నార్లాపురం ఐలయ్య ,సర్పంచ్ అభ్యర్థి ముడుసు శ్రీకాంత్, ఎర్ర రాజన్న వార్డు సభ్యులు మాజీ వార్డు సభ్యులు పార్టీ ఉపాధ్యక్షులు నాయకులు కార్యకర్తలు మృతురాలి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్నిచ్చి పరమర్శించారు.

## గోపాల్పూర్ ఉత్కంఠ భరిత సర్పంచ్ ఎన్నికలు

### కర్రె లక్ష్మి సీపీఐ తరపున ఘన విజయం

ఎల్కతుర్తి డిసెంబర్12(ప్రజాజ్యోతి):ఎల్కతుర్తి మండలంలో గోపాల్పూర్ గ్రామంలో తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ఉత్కంఠభరితంగా కొనసాగాయి.



అభ్యర్థులు నువ్వా%-%నేనా అన్నట్టుగా ప్రతి ఓటును తమవైపు దించుకునేందుకు శక్తివంచనలేకుండా ప్రచారం చేయడంతో గ్రామాలు ఎన్నికల పండుగ వాతావరణాన్ని నంతరించుకున్నాయి. ఉదయం ప్రారంభమైన పోలింగ్‌లో ఓటర్లు పెద్దఎత్తున పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించారు. శాంతియుతంగా సాగిన ఓటింగ్ అనంతరం సాయంత్రం లెక్కింపు పూర్తయ్యాక ఫలితాలు వరుసగా వెలువడ్డాయి.మండలంలోని పలు గ్రామాల్లో గట్టి పోటీ నెలకొనగా, కొంతమంది అభ్యర్థులు స్వల్ప మెజారిటీతో గెలిచిన సందర్భాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.వాటిలో గోపాల్పూర్ గ్రామ సర్పంచ్ స్థానం కీలకంగా మారింది. ఇక్కడ జరిగిన హోరాహోరీ పోటీలో నిలిచిన సీపీఐ అభ్యర్థి కర్రె లక్ష్మి విజయం సాధించారు.రోజంతా గ్రామాల్లో నెలకొన్న రాజకీయ వేడి ఎట్టకేలకు ఫలితాల రూపంలో శాంతించింది. గెలుపొందిన అభ్యర్థుల వర్గాల్లో సంతోషం వెల్లివిరిసింది.

## ప్రచారంలో దూసుకు పోతున్న నీరుకుళ్ళ సర్పంచ్ అభ్యర్థి

ఆత్మకూరు, డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి):హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామానికి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి నీలం రాజు విజయలక్ష్మి ప్రచారంలో దూసుకు పోతున్నారు.



గ్రామంలోని అన్ని వార్డుల్లో ప్రచారం ముమ్మరం చేశారు. ప్రజలు బ్రహ్మరథం పడుతూ ఆదరిస్తున్నారు. ప్రచారంలో భాగంగా గ్రామంలోని పలు సమస్యలు తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నారు. గ్రామంలోని ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు అందించే బాధ్యత తమదని హామీ ఇస్తూ, రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం చేపడుతామని హామీ ఇస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం ఖరారు అయ్యిందంటూ కార్యకర్తలు ఎంతో ఉత్సాహంగా ప్రచారంలో పాల్గొంటున్నారు.

## కాలభైరవ దేవస్థానంలో భక్తుల సందడి

హనుమకొండ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 12, (ప్రజా జ్యోతి): హనుమకొండ సిద్దులగుట్టపై ఉన్న ప్రముఖ కాలభైరవ దేవస్థానంలో శుక్రవారం రోజు భైరవాష్టమి, కాలభైరవ జయంతి సందర్భంగా భక్తులు భారీగా తరలివచ్చారు. తెల్లవారుజామున 3 గంటల నుంచే ప్రారంభమైన ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు అనంతరం దర్శనాలు ప్రారంభమయ్యాయి. దేవాలయాన్ని మొత్తం బంతిపూలతో అద్భుతంగా అలంకరించగా, ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేసినప్పటికీ భక్తులు రెండు గంటలకు పైగా వేచి దర్శనం చేసుకున్నారు. అయ్యప్ప భక్తులు, కుటుంబాల సమేతంగా వచ్చిన ఓరుగల్లు ప్రజలతో కొండప్రాంతం కిటకిటలాడింది. భైరవాష్టమి నాడు దర్శనం చేస్తే దోషాలు తొలగిపోతాయని నమ్మకంతో భక్తులు కాలభైరవ దీపాలు వెలిగించారు. యజ్ఞాల్లో పాల్గొని మహాన్నదానంలో ప్రసాదాలు స్వీకరించారు. స్థానిక కార్పొరేటర్ రావుల కోమల కిషన్, డివిజన్ సభ్యుడు సోడా కిరణ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## సూరారం గ్రామ సర్పంచిగా ఘన విజయం సాధించిన బి. ఆర్. ఎస్. భాషబోయిన నీల కొమురయ్య

### సర్పంచ్ అభ్యర్థిని ఘనంగా సన్మానించిన టి ఆర్ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్

ఎల్కతుర్తి డిసెంబర్12( ప్రజా జ్యోతి): ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామంలో బి. ఆర్.ఎస్. పార్టీ తరపున బలపరిచిన అభ్యర్థి భాష బోయిన నీలా, కొమురయ్య, గురువారం ఎలక్షన్లలో ఘన విజయం సాధించిన సందర్భంగా గెలుపొందిన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు మెంబర్లను మర్యాదపూర్వకంగా భాస్కర్ నివాసానికి ఆహ్వానించి ఘనంగా శాలువాలతో సన్మానించిన సూరారం గ్రామానికి చెందిన తెలంగాణ రైతు రక్షణ సమితి హన్మకొండ ఉమ్మడి కరీంనగర్ జిల్లాల అధ్యక్షుడు హింగే భాస్కర్ గ్రామంలో ఏర్పాటుచేసి ప్రజలతో మమేకమై పండుగ వాతావరణముగా మారింది టపాసుల మధ్య సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో



గ్రామస్తులు కార్యకర్తలు గ్రామ పెద్దలు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు సకాలంలో పరిహారం అందించాలి

### ఆత్యాచార కేసుల్లో బాధితులకు పరిహారం చెల్లింపు పై వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ : 12 డిసెంబరు: అత్యాచార కేసుల్లో బాధితులకు పరిహారాన్ని సకాలంలో అందించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్ని అత్యాచార కేసులు నమోదయ్యాయి, ఛార్జీషీట్ చేయడానికి ఎన్నిరోజులు పడుతుంది, ఇప్పటి వరకు ఎన్ని కేసులు పెండింగ్ లో ఉన్నాయి, బాధితులకు పరిహారం చెల్లింపు, తదితర అంశాలను గురించి జిల్లా సంక్షేమ అధికారి జయంతి, ఇతర అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ అత్యాచార బాధితులకు పరిహారం చెల్లింపులో ఆలస్యం జరగకుండా చూడాలన్నారు. ప్రతి రెండు నెలలకోసారి కమిటీ సమావేశం కావాలని, ఆ సమావేశంలో చర్చించే అంశాలను ముందస్తుగా తెలియజేయాలన్నారు. అత్యాచార ఘటనలు జరగకుండా అవగాహన కార్యక్రమాలను అధికారులు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ డీడీ నిర్మల, గిరిజన



సంక్షేమ శాఖ అధికారి ప్రేమకళా, బీసీ సంక్షేమ శాఖ అధికారినరసింహాస్వామి,సీఎంవో సుదర్శన్ రెడ్డి,సీఐఆర్పీ ఇన్స్పెక్టర్ సంజీవ రావు, ఇంచార్జీ డీసీపివో ఎస్ ప్రవీణ్ కుమార్, ఈవో సింధురాణి, డివిఆక్ట్ కౌన్సిలర్ పావని, భరోసా ఎస్సై కే శ్రీలత, పీఎంహెచ్ఎన్ డాక్టర్ రూబీనా స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఇందిర, శైలజ, మరియు మానస, స్వర్ణ, రజిత తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 14న 'షైన్ ' స్కాలర్షిప్ టెస్ట్




హనుమకొండ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 12, (ప్రజా జ్యోతి): బాలసముద్రం, హన్మకొండ నందు షైన్ జూనియర్ కళాశాలలో తేది: 14.12.2025 ఆదివారం ఉ॥ 10-00 నుండి ఉ॥ 11-30 ని॥లకు షైన్ స్కాలర్షిప్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు కళాశాలల ఛైర్మన్ మూగుల కుమార్ యాదవ్ తెలియజేశారు. ఈ సందర్భంగా మూగుల కుమార్ యాదవ్ మాట్లాడుతూ షైన్ కళాశాలల ప్రారంభము నుండే ఎందరో విద్యార్థినీ విద్యార్థులకు ఐ.ఐ.టి మరియు నీట్ వంటి పోటీ పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు అందిస్తూ రాష్ట్రంలోనే అగ్రగామి విద్యాసంస్థగా పేరొందిందని తెలుపుతూ రాబోవు విద్య సంవత్సరమునకు గాను 10వ తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ షైన్ కళాశాలలు నిర్వహించబోవు స్కాలర్షిప్ టెస్ట్లో పాల్గొని, వారి ప్రతిభను చూపించి, ఇంటర్ కాలేజి ఫీజులో రాయితీ పొందే అవకాశాన్ని కల్పిస్తున్నామని తెలిపారు. ఈ టెస్ట్ లో 100 మార్కులకు గాను 96-100 మార్కులు సాధించిన విద్యార్థులకు 100%, 91-95 మార్కులు సాధించిన విద్యార్థులకు 75%, 86-90 మార్కులు సాధించిన విద్యార్థులకు 50%, 81-85 మార్కులు సాధించిన విద్యార్థులకు 25% ట్యూషన్ ఫీజు రాయితీ మొదటి ఐదుగురు ఎం.పి.సి %ఈ% బి.పి.సి. విద్యార్థులకు కలదు. కావున ప్రతి ఒక్కరూ ఈ సదవకాశాన్ని వినియోగించు కోగలరు. ఈ కార్యక్రమములో కళాశాలల డైరెక్టర్లు ముగుల రమ, ఎ. కవిత, మూగుల రమేష్ యాదవ్, ప్రిన్సిపాల్స్ మారబోయిన రాజు గౌడ్, పి. శ్రీనివాస్,ప్రశాంత్ మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ ఉపాధ్యక్షులుగా పరికి అనిల్ యాదవ్ ఎన్నిక

**నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు**

**చెన్నారావుపేట మండల అధ్యక్షుడు బాల్నె వెంకన్న ఆధ్వర్యంలో**

**బిఆర్ఎస్ పార్టీ చెన్నారావుపేట మండల యూత్ ఉపాధ్యక్షుడిగా పరికి అనిల్ యాదవ్ ని నియమించడం జరిగింది**


**చెన్నారావుపేట డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి) :**
చెన్నారావుపేట మండలం కోనాపురం గ్రామానికి చెందిన పరికి అనిల్ యాదవ్ ని పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు... బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ ఉపాధ్యక్షులుగా మండల అధ్యక్షుడు బాల్నె వెంకన్న మరియు మండల ఎన్నికల కన్వీనర్ జక్కా అశోక్ ఆధ్వర్యంలో నియమించడం జరిగింది. ఈ సందర్భంగా తనపై నమ్మకంతో ఈ అవకాశం ఇచ్చినందుకు పరికి అనిల్ యాదవ్ పెద్ది సుదర్శన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేసుకున్నాడు. పార్టీ గెలుపుకై సమన్వయంతో ఉండి తన వంతు కృషి చేస్తూ పార్టీ కట్టుబాటులకు కట్టుబడి పని చేస్తానని తెలిపారు. అనంతరం బాల్నె వెంకన్న కి జక్కా అశోక్ కి



కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిలువేరు నగేష్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ గ్రామకమిటి అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ లో చేరిక

**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 13:**
గణపురం మండలం బస్వరాజు పల్లి గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చౌదరి స్వప్న – రాజయ్య కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కరుణాకర్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు. ఈ చేరిక కార్యక్రమం గ్రామ సర్పంచ్ చింతకుంట్ల సునీత – శ్రీనివాస్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కట్ల మల్లయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యుడు జంగిలి సుధాకర్ ఆధ్వర్యంలో జరిగింది. అనంతరం బస్వరాజపల్లి గ్రామ ఉప సర్పంచ్ గా చౌదరి స్వప్న – రాజయ్య ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



# చెన్నారావుపేటలో గ్రామ పంచాయతీ అభ్యర్థులకు ఎన్నికల ఖర్చులపై అవగాహన సదస్సు

**చెన్నారావుపేట డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి) :**
చెన్నారావుపేట మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద గ్రామపంచాయతీ ఎన్నికలలో పోటీ చేస్తున్న సర్పంచ్ మరియు వార్డు సభ్యుల అభ్యర్థులకు ఎన్నికల ఖర్చులపై అవగాహన సదస్సు నిర్వహించారు. మండల వ్యయ పరిశీలకులు వెంకట్ మాట్లాడుతూ... మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా గ్రామాల్లో నిర్వహించే సభలకు, ర్యాలీలకు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని సూచించారు. అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ (ఏఈఓ) ఆర్. వెంకట్ ఆధ్వర్యంలో అభ్యర్థులకు ఎన్నికల ఖర్చుల నిర్వహణ, నియమావళి గురించి వివరించారు. ఖర్చు పరిమితులు:5,000 లోపు జనాభా గల గ్రామాలు సర్పంచ్ అభ్యర్థులు– 1,50,000 వార్డు సభ్యులు–30,000 5,000 దాటిన జనాభా గల గ్రామాలు–సర్పంచ్ అభ్యర్థులు: 2,50,000 వార్డు సభ్యులు– 50,000ఎన్నికల కోసం తీసిన సేవింగ్ ఖాతా నుండే డబ్బులు డ్రా చేసి, ఖర్చుల వివరాలను తప్పనిసరిగా సమర్పించాలని ఆయన ఆదేశించారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడం లేదా బెదిరింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



ఎన్నికల సందర్భంగా అల్లర్లు సృష్టిస్తే, ఆ అభ్యర్థులను భవిష్యత్తు ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హులుగా ప్రకటిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి ఎస్ వి శివానంద్ మరియు సబ్ ఇన్స్పెక్టర్ రాజేష్ రెడ్డి పాల్గొని మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎన్నికల నియమావళి) గురించి అభ్యర్థులకు వివరించారు.

# నడికూడ మండలంలో కాంగ్రెస్ శ్రేణుల దూకుడు

**సర్పంచ్ అభ్యర్థుల గెలుపునకు ఎమ్మెల్యే రేవూరి ప్రచారం**

**పరకాల, డిసెంబర్ 12, (ప్రజా జ్యోతి):**
నడికూడ మండలంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రచార వేగాన్ని మరింత పెంచాయి. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి వరుసగా పలు గ్రామాల్లో పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కౌకొండ గ్రామంలో మోర్తాల కళ్యాణి రాజు, ముస్తాలపల్లిలో కసుబోజుల వేణు చారి, చర్లపల్లిలో రావుల పద్మ, నార్లాపూర్‌లో పెద్దబోయిన రవీందర్‌కు మద్దతుగా ఆయన ఇంటింటి ప్రచారంలో పాల్గొని ఓటర్లను సంప్రదించారు. వరికోల్ గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి మంద



రజిత శరత్‌కుమార్ గెలుపు కోసం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దొమ్మటి సాంబయ్యతో కలిసి రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. స్థానిక అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని రేవూరి పిలుపునిచ్చారు.

# నూతన సర్పంచ్ కి ఘన సన్మానం

**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 13:** గణపురం మండలం



బస్వరాజుపల్లి గ్రామంలో జరిగిన స్థానిక ఎలక్షన్స్ లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన చింతకుంట్ల సునీత–శ్రీనివాస్ ఘన విజయం సాధించిన సందర్భంగా అజంతా యూత్ అధ్యక్షుడు మిట్టపెల్లి అరవింద్,ఉప అధ్యక్షుడు కుక్కమూడి చిన్న కుమార్, ప్రధాన కార్యదర్శి మట్టెవాడ హరీష్, కార్యదర్శి మిట్టపెల్లి అశోక్, కోశాధికారి కుక్కమూడి నవీన్,ప్రచార కార్యదర్శి గా కన్నూరి రంజిత్,సలహాదారులు యూత్ సభ్యులు నూతన సర్పంచ్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపి గ్రామంలో ఉన్న సమస్యల గురించి మాట్లాడుతూ ఎల్లవేళలా గ్రామ అభివృద్ధిలో తోడ్పడాలి అని అజంతా యూత్ అసోసియేషన్ సభ్యులు తెలియజేయడం జరిగింది.

# పరుశురాంపల్లి గ్రామంలో బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి గెలుపు

**సర్పంచ్ గా ఉడుతా సాంబయ్య యాదవ్**

**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 13:**



పంచాయతీ ఎన్నికలు మొదటి విడతలో గణపురం మండలం పరశురాంపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన ఉడుతా సాంబయ్య యాదవ్ కాంగ్రెస్ అభ్యర్థి కొడారి బాబు పై గెలుపొందడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ గెలవడంతో పరశురాంపల్లి గ్రామంలో పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు..

# చెన్నారావుపేటలో బిఆర్ఎస్ బలోపేతం

**బీఆర్ఎస్ లో పలువురు చేరిక.**

**చెన్నారావుపేట డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి) :**
చెన్నారావుపేట మండలంలో కాంగ్రెస్, బిజెపి పార్టీలకు చెందినా



పలువురు నాయకులు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బానే వెంకన్న ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కందిగడ్డ తండ గ్రామ కాంగ్రెస్ నాయకులు గుగులోతు కృష్ణ, గుగులోతు జాను లు కాంగ్రెస్‌కు రాజీనామా చేసి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న, మండల ఎన్నికల కన్వీనర్ జక్కు అశోక్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ లో చేరారు. నియోజకవర్గ అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందని వారు పేర్కొన్నారు. అనంతరం అమృతండ గ్రామానికి చెందిన యువ నాయకులు బోడ భీమ్ సింగ్, లావుడియా రమేష్ లు కూడా బిజెపికి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో%\% అనుముల కుమారస్వామి, భూక్య రవీందర్ నాయక్, తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ

**దామెర, డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి):**
హనుమకొండ జిల్లా దామెర మండలం ఒగులాపూర్ లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పరకాల కోర్టు జడ్జ్ జి సాయి శరత్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాల పై వస్తున్న పలు ఫిర్యాదుల మేరకు తనిఖీ చేసి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ.. విచారణ చేపట్టామని, అనంతరం విచారణ పూర్తి వివరాలు వెల్లడిస్తామని తెలిపారు. వీరి వెంట ఎస్సై అశోక్, తహశీల్దార్ జ్యోతి వరలక్ష్మీ దేవి గారు , మండల విద్యా శాఖాధికారి రాజేష్ గారు, జిల్లా సమన్వయ అధికారి ఉమామహేశ్వరి ఉన్నారు.



# పోక్సో కేసు నిందితుడికి 20 ఏళ్ళ జైలు శిక్ష విధించిన ములుగు కోర్టు

**- కేసు దర్యాప్తు,కోర్టు లైజనింగ్ అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా పోక్సో ప్రత్యేక న్యాయస్థానం(ఫాస్ట్ ట్రాక్ ఫోక్సో కోర్టు)లో జరిగిన విచారణలో న్యాయస్థానం శుక్రవారం అత్యంత కీలక తీర్పును ప్రకటించారు. 2020 లో ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైమ్ నంబర్ 44/2020 కేసులో నిందితుడికి 20 ఏళ్ళ కఠిన కారాగార శిక్ష విధించింది. ములుగు మండలం బండారుపల్లి గ్రామానికి చెందిన ఫిర్యాదుదారుడు కొండబోయిన మహేందర్ ఫిర్యాదుతో అదే గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ ఏల్పుల రవితేజ పోక్సో కేసులో దోషిగా తెలినందున న్యాయ మూర్తి ఎస్ విపి. సూర్య చంద్రకళ నిందితుడికి 20 ఏళ్ళ కఠిన కారాగార శిక్ష, రూ. 6 వేల జరిమానా విధిస్తూ తీర్పు ప్రకటించారు. కాగా కేసు విచారణలో దర్యాప్తు అధికారులుగా ఉన్న డివి ఫణి ఎస్సై-2,దర్యాప్తు అధికారిగా సిఐ దేవేందర్ రెడ్డి,కోర్ట్ మానిటరింగ్ ఆఫీసర్ డిఎస్పీ కిషోర్,కోర్ట్ లైసనింగ్ అధికారి ఎస్సై లక్ష్మణ్,కోర్ట్ సిడిఓ స్రవంతిలను జిల్లా ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్‌కేకన అభినందించారు. మైనర్ పిల్లలపై నేరాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు. భాధితులకు న్యాయం కల్పించడానికి పోలీస్ వ్యవస్థ ఎల్లప్పుడూ ఉంటుందని,ఇలాంటి నేరాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# అయ్యప్ప గ్రామ పడిపూజ పోస్టర్ ఆవిష్కరణ

**- ఈ నెల 15న నగర సంకీర్తన, 17న పడిపూజ, మహా అన్నదానం**

**- గ్రామ ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలి**

**- అయ్యప్ప సేవా పరపతి సంఘం బాధ్యులు కొల్లూరి యోగానంద్**



**వరంగల్ సిటీ, డిసెంబర్ 12(ప్రజాజ్యోతి):** రంగసాయిపేట అయ్యప్ప సేవా పరపతి సంఘం ఆధ్వర్యంలో గ్రామ 17వ పడిపూజ, నగర సంకీర్తన మహోత్సవానికి సంబంధించిన గోడపత్రికల ఆవిష్కరణ శుక్రవారం రంగశాయిపేటలోని జనతా పరపతి సంఘం ఆవరణలో చేయడం జరిగింది. ఈ సందర్భంగా కొల్లూరీ యోగానంద్ గురుస్వామి మాట్లాడుతూ రంగశాయిపేట అయ్యప్ప సేవా పరపతి సంఘం ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం ఆవరణలో ఈనెల 17న పడిపూజ, మహా అన్నదానం ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే డిసెంబర్ 15న నగర సంకీర్తన మహోత్సవాన్ని సాయంకాలం 6 గంటలకు మహంకాళి దేవాలయం నుండి రంగశాయిపేట పురవీదులలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. అదేరోజు సాయంత్రం జనతా పరపతి సంఘం ఆవరణలో కొల్లూరి రిషినంద్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా అయ్యప్ప స్వాములకు అల్పాహారాన్ని అందిస్తున్నట్లు యోగానంద్ గురుస్వామి తెలిపారు. పడిపూజ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ సద్గురు స్వామీజీ, కృపాకర్ గురుస్వామి హాజరవుతున్నట్లు తెలిపారు. వేద బ్రాహ్మణులు వెలిదే నరసింహమూర్తి, ప్రభాకర్ శర్మ, భార్గవ శర్మ, ప్రదీప్ శర్మ, రాపాక గోపి శర్మ చేతులమీదుగా మహా పడిపూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించుటకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇట్టి పడిపూజ, అన్నదానానికి సహకరించే దాతలు అయ్యప్ప సేవ సంఘం బాధ్యులను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కత్తి ఎల్లా గౌడ్, బజ్జూరి వీరేశం, గండ్రాతి కుమార్, నంద రమేష్, దేవులపల్లి మధు, కుంట శ్రీధర్, శంకేషి శ్రీనివాసమూర్తి, బూర రవి గౌడ్, పాల రంజిత్, పార్వతి శంకర్, బజ్జూరి ప్రభాకర్, దామరకొండ కరుణాకర్, పోకల ఈశ్వర్, బొమ్మగాని సతీష్, సోమ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలు పాటించాలి

**పంచాయతీ ఎన్నికల అభ్యర్థులతో అధికారుల అవగాహన సమావేశం**





**ఖానాపూర్/నవంబర్ (ప్రజా జ్యోతి):** ఖానాపురం మండల వ్యాప్తంగా 21 పంచాయతీల సర్పంచ్, వార్డ్ మెంబర్ అభ్యర్థులతో, మండల కేంద్రంలోని రైతు వేదికలో అధికారులు, ఎన్నిక నియమావళి పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సహాయ ఎన్నికల వ్యయ పరిశీలకులు కె రవికుమార్ అభ్యర్థులకు ఎన్నికల ఖర్చులపై పలు సూచనలు చేశారు. ఎన్నికల నియమావళి పరిధి మేరకు అభ్యర్థులు ఖర్చు చేయాలన్నారు. ఎన్నికల సందర్భంగా నామినేషన్లో సమర్పించిన, నూతన సేవింగ్ ఖాతా నుంచి డబ్బులు డ్రా చేసి, ఖర్చుల వివరాలు ఎన్నికల అనంతరం 45 రోజులలోపు అందించాలన్నారు. తాహశీల్దార్ ఎన్. రమేష్ మాట్లాడుతూ.. అభ్యర్థులు ప్రచారం సందర్భంగా పోటీ పడుతూ ర్యాలీలు నిర్వహించొదన్నారు. ర్యాలీలు అడ్డుకోవద్దన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసి బెదిరింపులకు పాల్పడితే చర్యలు తీసుకుంటామన్నారు. ఎంపీడీవో అద్వైత మాట్లాడుతూ.. అభ్యర్థులు ఎలక్షన్ కమిషన్ సూచనలు తూచా తప్పకుండా పాటించాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకునేందుకు ఎన్నికల సిబ్బందికి, పోలీసులకు ప్రతి ఒక్కరు సహకరించాలని తెలిపారు.

# బస్వారాజుపల్లి బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడి సస్పెండ్



**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 13:** గణపుర మండలం బస్వారాజుపల్లి బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు చౌదరి రాజయ్య ను వార్డ్ మేంబర్ చౌదరి స్వప్నను పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘించినందున మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి వారిని బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు,మాజీ సర్పంచ్ చెరుకు కుమారస్వామి,మార్త శ్రీనివాస్, మార్త సుధాకర్,దాసరి రాములు,భీష్మాచారి రత్నం రాజు, గట్టు రమేష్,అజ్మీరా రాజు,మధు,కవిత,పూర్ణ చందర్, అంబటి సురేష్, చింటూ నాయక్,గణేష్ అఖిల్ తదితరులు పాల్గొన్నారు..

# నిమ్మకాయల పంపులో వరి ధాన్యం బస్తాలు దగ్ధం



**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 13:** గణప సముద్రం సరస్సు శివారు నిమ్మకాయల పంపులో శుక్రవారం దాన్యం బస్తాలు దగ్ధమయ్యాయి బాధిత రైతు బండి కుమారస్వామి గౌడ్ కథనం ప్రకారం సుమారు రెండు ఎకరాల్లో 15 రోజుల క్రితం బిపిటి వరి కోసి అక్కడే ఆరపోసి బస్తాలలో నింపి నిలువ చేసినట్లు ఆయన తెలిపారు. పంట పొలాలు మొత్తం బురద మయంగా ఉండడంతో రహదారి సరిగా లేకపోవడంతో దాన్ని బస్తాలు అక్కడే ఉండగా శుక్రవారం మధ్యాహ్నం సమయంలో సమీపంలోని పంట పొలాల్లో వరిగడ్డి ని కొందరు దగ్ధం చేస్తున్న క్రమంలో ఇటువైపుగా మంటలు వ్యాపించి ధాన్యం బస్తాలు దగ్ధమైనట్లు కుమారస్వామి విలపిస్తూ తెలిపారు. తమకు ఇంట్లో అవసరం కోసం బిపిటి ధాన్యం పండించడం జరిగిందని పంట పొలంలో నిల్వచేసిన ధాన్యం బస్తాలు దగ్ధం కావడంతో తమకు తీరని నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. దగ్ధమైన దాన్యం బస్తాలను మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి చోటెమియా, నారగాని మోహన్ గౌడ్ లు పరిశీలించి కుమార స్వామి గౌడ్ కు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# రఘునాథపల్లి గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి ఎడ్ల వెంకటయ్య విజయం



**ప్రజాజ్యోతి జఫర్ గడ్ 12.12.2025:** జఫర్ గడ్ మండలము లోని రఘునాథ పల్లి గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి గా ఎడ్ల వెంకటయ్యకు 509 ఓట్లు రాగ తమ సమీప కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థి ఎడ్ల వెంకటస్వామి కి 412బి ఆర్ ఎస్ అభ్యర్థి ఎడ్ల రాజుకు 409వచ్చాయి. కాగా ఎడ్ల వెంకటయ్య కు 97 ఓట్ల మెజార్టీ విజయకేతనం ఎగురవేశాడు. నాకు ఓట్లు వేసిన నా గ్రామ ప్రజలకు నాకు సహకరించిన నా గ్రామ పెద్దలకు నా విజయానికి కారణమై కష్ట పడ్డ వారందరికీ పాదాలకు శిరస్సు వంచి వందనాలు తెలియ జేస్తున్నాను. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ మా నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహాయ సహకారాలతో నా గ్రామ పెద్దల సహాయ సహకారాలతో అభివృద్ధి చేస్తానని తెలిపారు.

